విశాలాంధ్ర
చందా వివరాలు

దిన పత్రిక
16 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	28-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

*** Regd No. 203

విశాలాంధ్ర

పంపుటి 23 పంచిక 261

విజయవాడ 18-12-73 మంగళవారం

4 పేజీలు 16 పైసలు

ఈజిప్ట్ అధ్యక్షులు సాదత్‌కు అప్పస్థత

కైరో, డిసెంబరు 17

ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్‌కు ఆకస్మికంగా వచ్చిన గుండె పడిశం (బ్రాంకైటిస్) వల్ల అస్వస్థులుగా వున్నారని కైరో పత్రికలు నేడు తెలిపాయి.

విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు ఆయనకు సలహా యిచ్చారు. ప్రస్తుతం ఈజిప్టులో వర్షాటిస్తున్న కైరో అధ్యక్షులు మొబుటూ సెసె సెకో సాదత్‌ను కలుసుకుని పరామర్శించారు.

ఇదిలాంతరం

"కట్నాల పద్ధతి 1950లోనే నిషేధింపబడిందని ఒకరూ, లేదని ఒకరూ వాదించుకుంటున్నారు".

లోక్‌సభనుండి ప్రతిపక్షాల వాకౌట్

చక్కెర ధర పెంపుకు నిరసనగా

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

పార్లమెంటును సంప్రదించకుండా చక్కెర ఎక్స్ ఫ్యాక్టరీ ధరను పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా మొత్తం ప్రతిపక్షాలు నేడు లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి.

శనివారంనాడు సభ సమావేశం కాని పమయంలో చక్కెర ధర పెంపు ప్రకటన ఇవ్వబడిందని శ్రీ ఛ్యామ్‌నందన్ మిశ్రా, శ్రీ మధురిమాయే అన్నారు. ఇది సభా దిక్కరణ నేరమన్నారు.

ప్రకటన ఇవ్వడంలో పొరపాటేమీ లేదని వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు. దీనిపై ప్రతిపక్షం మరో ఆరోపణ చేసింది. ఈ రోజు కూడా ఆ ప్రకటనను ప్రభుత్వం సభ ముందుంచ లేదన్నారు.

"పార్లమెంటు సమావేశంలో ఉండగా ఎన్నో సందర్భాలు తప్పుడు పద్ధతిలో పెంచ బడిందా లేదా అన్న విషయం స్పీకర్ కనుగొనాలి... రాజ్యాంగ పద్ధతికి భిన్నంగా వ్యవహరించాలా లేదా అన్నది అయన చెప్పాలి" అని ప్రశ్నించిన సభ్యు లపై శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు పార్లమెంటు ప్రతిష్ట తగ్గించ బడిందని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

మంత్రిచెప్పేవిషయం ముందు వింటానని స్పీకర్ అన్నారు.

ఉదేక స్వభావంగల స్త్రీలకు ఆడపిల్లలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

ఉద్రేక స్వభావంగల స్త్రీలకు ఆడపిల్లలు ఎక్కువగా పుడతారని అమెరికా శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఫిరాయింపులు నిషేధించే బిల్లుపై సెలక్షన్ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పార్టీ ఫిరాయింపులు నిషేధించేందుకై రాజ్యాంగ సవరణ (28 వ) బిల్లుపై ఔయింట్ సెలక్టు కమిటీకి 20 మందిని నియమించే విషయంలో లోక్‌సభతో రాజ్యసభ నేడు ఏకీభవించింది.

ఈ సంక్లిష్టమయినబిల్లుగురించి ప్రభుత్వం జాగ్రత్తగా యోచిస్తున్నదని హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చెప్పారు. ఇది చట్టమయితే అత్యధిక ప్రజల ఆమోదం లభించగలదన్నారు.

రాజ్యసభలోని అన్ని పక్షాలూ దీనిని బలపరిచాయి. అయితే ఉత్తర ప్రదేశ్ ఎన్నికలు అయిపోయే వరకూ చట్టం రాకుండా చేసేందుకే దీనిని డాయింట్ సెలక్టు కమిటీకి నివేదిస్తున్నారని జనసంఘ్ శ్రీ ఓ. పి. త్యాగి అన్నారు.

ఈ ఆరోపణకు అర్థం లేదన్నారు దీక్షిత్. ఈ చట్టాన్ని హడావుడిగా ప్రవేశ పెడుతున్నారని కొందరు సభ్యులు లోక్‌సభలో విమర్శించగా ఇప్పటి కున్న రని యిక్కడ అంటున్నారనీ చెప్పారు.

జనవరిలో కార్మిక ప్రదర్శనలు

బెంగాల్ ట్రేడ్‌యూనియన్ల పిలుపు

కలకత్తా, డిసెంబరు 17

అధిక ధరలు అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా జనవరిలో రాష్ట్ర మంతటా ప్రదర్శనలు జరపాలని మూడు ట్రేడ్‌యూనియన్లు పిలుపిచ్చాయి.

ఐ.ఎన్.టి.యు.సి, ఎ. ఐ. టి యు సి. హెచ్. ఎమ్. ఎస్. ల అధ్యక్షాన్ని విన్న ఇక్కడ జరిగిన సదస్సుకు రాష్ట్రం నలు మూలలనుండి 4000 మంది కార్మిక ప్రతి నిధులు హాజరయ్యారు.

డిసెంబర్ 21 నుండి 26 వరకు కార్మికులు డిమాండ్ డ్యాడ్డీలు ధరించి కోర్కెలపత్రాలు సమర్పించాలని సదస్సు నిర్ణయించింది.

గతంలో అధిక ధరలకు నిరసనగా 10 లక్షల మంది కార్మికులు ఒకరోజాపని నిలుపు చేసి పదిహాయం ముందు ప్రదర్శన జరిపి కోర్కెల పత్రం ఇవ్వగా ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే అక్కడికక్కడే కొన్ని కోర్కెలు ఆమోదించాడు. కానీ ఇంతవరకూ ఒక్కటీ అమలు కాలేదు.

విన్నటి సదస్సులో ఎ. ఐ. టి యు సి. నాయకులు మహమ్మద్ ఇలియాస్, అపుజ్ సేన్. రామ్‌సేన్, ఐ. యన్. టి. యు సి. నాయకులు శిర్‌గంగూలీ, లాల్‌బహదూర్ సింగ్, హెచ్. యం. టి. నాయకులు భజన్ దాస్‌గుప్తా ప్రసంగించారు.

ప్రభుత్వం వద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపాలని, రైటర్స్ బిల్డింగ్ ముందు 72 గంటలపాటు ధైర్నాంపు ప్రదర్శనలు జరపాలని సమావేశం నిర్ణయించింది.

బ్రెజ్నెవ్ పర్యటనపై సోవియట్ చిత్రం

మాస్కో, డిసెంబరు 17

సోవియట్ నాయకులు బ్రెజ్నెవ్ భారత పర్యటనపై డాక్యుమెంటరీ చిత్రాన్ని సోవియట్‌లో ప్రస్తుతం విస్తృతంగా ప్రదర్శిస్తున్నారు.

సెంట్రల్ టెలివిజన్, "ఇంటర్‌విజన్"ల ద్వారా ఈ పర్యటన వివరాలన్నిటినీ చూపుచున్నది.

శాశ్వత శాంతి భుట్టో ఆకాంక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

అంతర్జాతీయ పరిస్థితి "ప్రమాదంలోని ఈ భాగంలో" స్థితులసుబట్టి దక్షిణాసియా ఉపఖండంలో శాశ్వత శాంతి అవసరం ఉందని పాక్ ప్రధాని భుట్టో చెప్పారు.

రావల్పిండి వార్తావర్తికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూను పాక్ రేడియో ప్రసారం చేసింది.

భారత్‌తో సాధారణ పరిస్థితులను వాంఛిస్తున్నాం. అయితే ఈ వాతావరణం ఇంకొనసాగటం తీసుకోవడం లేదని అన్నారు.

అమెరికాకు చైనా విజ్ఞప్తి

ఆయుధాలకోసం

న్యూయార్క్, డిసెంబరు 17

అమెరికానుంచి టాంకులు, సైనికులను తరలించే విమానాలు ఇంకా తదితర ఆయుధాలు కొనుగోలుచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు చైనా నాయకులు ఇటీవల విదేశాంగ మంత్రి కిసింగర్‌కు సూచనప్రాయంగా తెలిపారని న్యూస్‌వీక్ పేర్కొన్నది.

ప్రస్తుతం చైనా ప్రతిపాదనను వాషింగ్టన్ అధికారులు పరిశీలిస్తున్నారని కూడా ఆ పత్రిక తెలిపింది.

పెంటగన్ అధికార్లు ఈ వార్తలపై వ్యాఖ్యానిస్తూ, చైనాకు అయుధాలు పంపడం కమ్యూనిస్టు దేశాలకు ఆయుధ పరఫరాలను విసేరిస్తున్న శక్తులను మొదట అదృశ్యపు రద్దు చేయవలసి వున్నదని అన్నాడు. పోతే చైనావాదు ఆయుధ సరఫరాలకు సంబంధించి విదేశాలపై ఆధార పడడం వల్ల మొదటినుంచి ఏమూలుగా వున్నారని పెంటగన్ అధికార్ల వ్యాఖ్యానించారు.

శాసనమండలి సమావేశం ఏర్పాటు

హైదరాబాదు, డిసెంబరు 17

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాన్ని గవర్నర్ శ్రీ కందుభాయ్ దేశాయ్ జనవరి 18 వ తేదీన ఏర్పాటు చేశారు

సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది.

వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు

మంత్రి బసిరెడ్డి వెల్లడి

కర్నూలు, డిసెంబరు 17

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని విన్న ఇక్కడ రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి అన్నారు.

"షెడ్యూల్ ప్రకటన కింద వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం అందచేసే సహాయాన్ని సక్రమంగా వినియోగించు కోడానికి రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ఆయన విలేకరులతో అన్నారు.

రాష్ట్ర పారిశ్రామికీకరణకు విద్యుత్ ఉత్పత్తిని పెంచవలసిన అవసరం వున్నదని, షెడ్యూల్ ప్రకటన అమలుకు విద్యార్థులతోసహా అన్నివర్గాల సహకరించాలని ఆయన కోరారు.

లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

లోకోమెన్‌కు గతంలో యిచ్చిన హామీ లను అమలు పరచకపోవటంపై వాయిదా తీర్మానాన్ని నేడు లోక్ సభలో ప్రవేశ పెట్టేందుకు అనేకమంది ప్రతిపక్ష సభ్యులు చేసిన విపల ప్రయత్నం సందర్భంగాసభలో గందరగోళం జరిగింది.

వాయిదా తీర్మానానికి అనుమతివ్వనని, అయితే సమ్మెపై సభ్యుల అభిప్రాయం వ్యక్తంచేసేందుకు అనుమతి యిస్తానని స్పీకర్ శ్రీ ధిల్లాన్ అన్నారు.

లోకోమెన్ సమ్మెవల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడిందని యస్. యం. బెనర్జీ, సమర్ ముఖర్జీ, భ్యోపిశ్వయిత్ను, వాక్‌పాయీలు అన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోనట్లయితే ఇది అఖిల భారత సమ్మె స్వరూపం తీసుకుంటుందని వారు హెచ్చరించారు.

గతంలో యిచ్చిన హామీలు అమలు పరచటం జరిగిందని మంత్రి ప్రకటన, లోకోమెన్ ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నాయని శ్రీ బెనర్జీ అన్నారు. బాలాఘాట్ రైల్వేబోర్డు మంత్రిని తప్పుదారి పట్టించి వుండవచ్చునన్నారు.

హామీలు అమలుపరచడం జరిగిందనే మంత్రి ప్రకటన వాస్తవంకానని శ్రీ సమర్ ముఖర్జీ అన్నాడు. రైల్వే మామూలుగా నడుస్తున్నాయనే రైల్వేబోర్డు ప్రకటనను శ్రీ వాజ్‌పాయ్ ఖండించాడు.

రైల్వే ఉద్యోగులలో కొంతమంది పన్నెన్నుకర కార్యకలాపాలను పాల్పడు తున్నారని కాంగ్రెసు సభ్యులు శ్రీ పి వెంకట సుబ్బయ్య ప్రకటనపట్ల అనేకమంది సభ్యులు తీవ్ర అభ్యంతరాలను తెలియ చేశారు.

మిశ్రా ప్రకటన

లోకోరన్నింగ్ సిబ్బంది ఆగస్టు సమ్మె అనంతరం యిచ్చిన హామీలన్నిటి అమలు పరచటం జరిగిందని రైల్వేశాఖ మంత్రి శ్రీ యస్. యస్. మిశ్రా ఒక ప్రకటనలో తెలియచేశారు.

పొరపాటువల్లనైనా అమలుపరచకుండా మిగిలిపోయినట్లయితే 24 గంటలలో అమలు పరిచేందుకు సిద్ధంగా వున్నానన్నారు.

ఉత్తర రైల్వేలో లోకోమెన్ సమ్మె చట్టవిరుద్ధం, సంఘ వ్యతిరేకమన్నారు.

జనరల్ అభ్యంతరం

లోకోమెన్‌కు సంఘ వ్యతిరేక శక్తుని మంత్రి పేర్కొనటంవల్ల శ్రీ యస్. యం. బెనర్జీ తీవ్ర అభ్యంతరం చెప్పారు.

మెరుగయిన పనివరిస్థితులకై పోరాడుతున్న డ్రైవర్లు, ఇతులు పాంథికంగా సైతన్యం కలిగినవారని, అపీసర్ల మాదిరిగా భావ్యతాయుతమయినవారని శ్రీ బెనర్జీ అన్నారు.

ఆమోదయోగ్యమయిన కార్మిక విధానాన్ని రూపొందించేందుకు అన్ని యూనియన్ల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సూచించాడు.

ఊమ్మడి మార్కెట్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం

వాణిజ్యమంత్రి శ్రీ డి.పి. ఛటోపాధ్యాయ, మార్కెట్ ప్రతినిధుల సంతకాలు

బ్రస్సెల్స్, డిసెంబరు 17

యూరపు ఉమ్మడి మార్కెట్‌తో భారత్ కు ఐదు సంవత్సరాల పాటు అమలులోవుండే వాణిజ్య సంబంధాల ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి. సభ్యత్వంలేని ఏ దేశంతోనైనా ఉమ్మడి మార్కెట్ యిలాంటి ఒప్పందం చేసుకోవడం యిదే ప్రథమం.

భారతదేశ వాణిజ్య, ఆర్థిక సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టించి తక్షణ చర్యలను చేపట్టేందుకు వీలుగా ఒక ఉన్నతాధికార సంయుక్త కమిషన్‌ను నియమించడం అత్యంత ముఖ్యమైన విషయం.

ఈ ఒప్పందంపైన భారతదేశ వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. ఛటోపాధ్యాయ దెన్మార్క్‌కు విదేశీ వాణిజ్య మంత్రి, ఉమ్మడి మార్కెట్‌కమిషన్ వైస్ ప్రసిడెంట్ జనరల్ సోయెర్‌గార్డ్తు, ఉమ్మడి మార్కెట్‌కు విదేశీ వ్యవహారాల కమీషనరు సర్ క్రిస్టఫర్ సోమ్స్ సంతకాలు పెట్టారు.

ఒప్పందం సంవత్సరం ప్రాతిపదికపైన దానికదే పునరుద్ధరింప బడుతుంది. ఐదు సంవత్సరాలు దాటిన అనంతరం. ఒప్పందంలోని ఏ ఒక్క పార్టీగాని ఆరు నెలలు ముందుగా ఒప్పందాన్ని రద్దుచేస్తూ నోటీసు యివ్వకపోతే, ఒప్పందంలోని సమగ్ర ఆదేశ సూత్రాల మేరకు, సంయుక్త కమిషన్‌కు విస్తృత అధికారాలు లభిస్తాయి

ఏ సమయంలోనైనా అసాధారణ పరిస్థితులు ఏర్పడే పరిస్థితులను బట్టి, 18 నిబంధనలతో కూడిన ఒప్పందంలో మార్పులు తీసుకురావచ్చును. ఉభయ పక్షాలు అంగీకరిస్తే విధానాలను రూపొందించుకోవచ్చును. ఉమ్మడి మార్కెట్‌లోని సభ్య దేశాలకు, భారత దేశానికి మధ్య ఏకాభిప్రాయం ఏర్పడినప్పుడు, ద్వైపక్ష ఒప్పందంలోని నిబంధనలు రద్దయి పోతాయి.

సంయుక్త కమిషన్‌కు యివ్వబడిన విస్తృత అధికారాల దృష్ట్యా, ఉభయ పక్షాల మధ్య దీర్ఘ కాలిక వాణిజ్యానికి సంబంధించిన పథకాలను రూపొందించ వచ్చును

ఈ సంయుక్త కమిషన్ ఉన సంఘమను నియమించేందుకు, నాన్ టారిఫ్, క్వాసీ టారిఫ్ వాణిజ్య అభ్యంతరాలను అధిగమించి, అసమానతలను తొలగించి వాణిజ్యంలోను, మార్కెటింగ్ నిర్మాణంలోను అభివృద్ధికర మార్పులు ప్రవేశ పెట్టవలసిందిగా విజ్ఞప్తు చేయవచ్చును.

లక్షా 23 వేల ఎకరాల మిగులు భూమి

రైల్వే శాఖకు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రైల్వేశాఖకు మొత్తం దేశంలో రైల్వే లైనుకు రెండువైపులా కలిసి లక్ష 23 వేల ఎకరాల మిగులు భూమి వున్నదని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ కుశేషీ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఇందులో 82 వేల ఎకరాలు రైల్వే ఉద్యోగులకు, 8400ఎకరాలు యితరులకు యివ్వడం జరిగిందని తెలిపారు.

మిగతా మిగులు భూమిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించా మన్నారు.

శ్రీ జె.బి.ఆనంద్ మృతి

రాజమండ్రి, డిసెంబరు 17

రాష్ట్రలక్ష్మి కళాశాల, ఆంధ్రా జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అయిన శ్రీ జె. బి. ఆనంద్ నేడుదయం గుండెపోటుతో మరణించారు.

ఆయన వయస్సు 46 సంవత్సరాలు. అయన భార్య, ఓక్లి, ఇద్దరు కుమా, ర్తెలు వున్నారు.

శ్రీ ఆనంద్ మరణవార్త విని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ చిట్టూరి ప్రభాకరచౌదరి, బానపల్లి వీరాస్వామి.వంకా జాతారావు, కె.ఆప్పారావు కె. కలికి మూర్తి, వి. బ్రహ్మానందం, జి. మృత్యంరాజు ఇంకా యువజననాయకులు ఆయన ఇంటికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

శ్రీ ఆనంద్ మృతికి సంతాప సూచకంగా రాష్ట్రలక్ష్మి కళాశాలను ఆంధ్రా జూనియర్ కళాశాలను నేడు మూసివేశారు ఈ రెండు కళాశాలలసిబ్బందికూడా శ్రీ ఆనంద్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఆర్.టి.సి. ఉద్యోగుల రాష్ట్రవ్యాపితప్రదర్శనలు

హైదరాబాద్, డిసెంబరు 17

కేంద్ర ఉద్యోగులతో సమంగా కరువు భత్యం యివ్వాలని, యింకా యితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్. టి సి. ఉద్యోగులు నేడు రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరిపారు.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శివర్గం పిలుపు పై ప్రదర్శనలు జరిగాయి.

హైదరాబాద్ జనరల్ మేనేజరు కార్యాలయం ముందు 2 వేలమంది కార్మికులు ప్రదర్శన జరిపి. తర్వాత జరిగిన సభలో ఆమోదించిన కోర్కెలు తీర్మానాన్ని జనరల్ మేనేజరు శ్రీ అజిత్ సింగ్‌కు సమర్పించారు.

ప్రదర్శనలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ వర్కింగ్ ప్రసిడెంట్ వి. భక్తవత్సలం, యింకా యితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్. టి సి. ఉద్యోగులు నేడు రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరిపారు.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శివర్గం పిలుపు పై ప్రదర్శనలు జరిగాయి.

హైదరాబాద్ జనరల్ మేనేజరు కార్యాలయం ముందు 2 వేలమంది కార్మికులు ప్రదర్శన జరిపి. తర్వాత జరిగిన సభలో ఆమోదించిన కోర్కెలు తీర్మానాన్ని జనరల్ మేనేజరు శ్రీ అజిత్ సింగ్‌కు సమర్పించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సి. రంగారావు వాయకత్వాన యూనియన్ సెక్రటరీ కార్యదర్శుల ప్రతినిధి వర్గం జనరల్ మేనేజరుకు కరువుభత్యం యివ్వడంలో ఆలస్యంపట్ల, యితర సమస్యల పరిష్కారం పట్ల ఉద్యోగులలో పెరుగుతున్న అసంతృప్తిని వివరించి. అన్ని సమస్యలకు సత్వరమే పరిష్కారాన్ని రూపొందించాలని డిమాండు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విస్తృతం తీసుకున్న తర్వాత కరువుభత్యంపై నిర్ణయం తీసుకోవటంలో కార్పొరేషన్ పంకొంచిందని ప్రతినిధి వర్గ సభ్యులకు జనరల్ మేనేజర్ హామీ యిచ్చారు. గ్రాట్యూటీపరిమితిపెంపుదలపై కార్పొరేషన్ బోర్డు వచ్చే సమావేశంలో పరిశీలించి నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని, ఇతర సమస్యలను కూడా పరిశీలించి వీలయినంత తర్వగా తీసుకోవటం జరుగుతుందనికూడా యూనియన్ నాయకులకు జనరల్ మేనేజర్ తెల్పారు.

విస్తృత ప్రజాతంత్ర ప్రతిఘటనోద్యమం

చిలీలో సైనిక ముఠాకు వ్యతిరేకంగా

స్టాక్‌హోం, డిసెంబరు 17

చిలీలో సైనిక ముఠాకు వ్యతిరేకంగా విస్తృత ప్రజాతంత్ర ప్రతిఘటనోద్యమం రూపు దిద్దుకున్నదని కి॥ శే॥ సాల్వడార్ అలెండే కుమార్తె నేడిక్కడ చెప్పారు.

ఈ మహోద్యమంలో చిలీపీపుల్స్‌ఫ్రంట్ కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, రాడికల్ పార్టీ, క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీలోని దామపక్షవాదులు వున్నారని కుమారి అలెండే వివరించారు.

అమెవెంట రాడికల్ నాయకుడు కార్లోస్ పావేా, క్రిస్టియన్ వామపక్షవాది లూయీ పాడిల్లా వున్నారు.

తమ పోరాటానికి స్వీడన్ సహకారం గురించి చర్చించేందుకు వారు వచ్చారు.

పేపర్ ఉత్పత్తి పెంపుకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

అప్పు పనులకు, వ్రాతపని వినియోగించే పేపర్ ఉత్పత్తిని పెంపుచేసేందుకు పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటున్నదని నేడు లోక్‌సభలో పరిశ్రమల డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ తెలిపారు.

ఆంధ్రా యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల తేదీలు

వాల్తేరు, డిసెంబరు 17

ఆంధ్రా యూనివర్సిటీ బి. ఎ, బి.ఎస్.సి, బి.ఎస్.సి(హోంసైన్స్)బి.కాం. (న్యూస్కీమ్) సప్లిమెంటరీ మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 18 న, రెండవ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 21 వ ప్రారంభమవుతాయని యూనివర్సిటీ రిజిస్ట్రార్ నేడొక ప్రకటనలో తెలిపారు పరీక్షలు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయి.

అమ్మకమునకు సిద్ధముగా నున్నవి!
మీ రెదురు చూస్తున్న
1974 విశాలాంధ్ర డైరీలు
అందరికీ అవసరమయ్యే సమాచారంతో ఆంధ్ర ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆకర్షణీయమైన డైరీలు
25% అడ్వాన్సుగా పంపిన ఆర్డర్లకే ముందుగా పంపబడును. పోస్టేజి, పార్శిలు చార్జీలు అదనం.
టేబుల్ డైరీ రు. 4-00; డాలర్ డైరీ రు. 2-75
పాకెట్ డైరీ రు. 1-75.
పాకెట్ డైరీలు 24.12.73 నుండి లభించును.
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ : విజయవాడ
విశాలాంధ్ర బుక్‌హౌస్ : హైదరాబాద్

ఢిల్లీ వేశ్యాగృహంలో ఆంధ్ర యువతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

వేశ్యాగృహం నడుపుతున్నందుకు విన్న యిక్కడ ఆదుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

వారిలో ఢిల్లీ అగ్నిమాపక దళాధిపతి ఆయనభార్య ఉన్నారు. నలుగురు ఆంధ్ర యువతులను ఆ గృహంనుండి విడిపించారు.

అగ్నిమాపకదళ కేంద్రం ఆవరణలోని క్వార్టర్లలై పోలీసులు దాడిచేసి వారిని పట్టుకున్నారు. ఈ వేశ్యాగృహంలో చిక్కుబడున్న ఆంధ్ర యువతులలో ఒకరు సమాచారం ఇవ్వగా పోలీసులు ఈదాడి జరిపారు.

అగ్నిమాపక దళాధిపతి ఏం. ఎం శర్మ భార్య తన సోదరుడి సాయంతో వేశ్యా గృహాన్ని నడుపుతోంది. అతను రైల్వే రక్షణ దళంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అతన్నికూడా దాడిలో అరెస్టుచేశారు ఈ కానిస్టేబుల్ ఇంటిపై గూడా పోలీసులు దాడిచేయగా అతనిభార్య పేరిట లక్షరూపాయల డ్రాఫ్ట్ డిపాజిట్ రసీదులు, ఆసిగారెట్లపెట్టెలు, టెలివిజన్ సెట్లు రిఫ్రిజిరేటర్, రేడియోగ్రామ్ దొరికాయి.

నలుగురు యువతులను రక్షించామని పోలీసులు చెప్పారు. వారంతా ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చినవారే. అగ్నిమాపక దళాధిపతి ఇంటి నుండి ఒక అమ్మాయి ఎలాగో తప్పించుకు బయటపడి విషయాన్ని పోలీసులకు చెప్పింది.

వీళ్లను పెళ్ళి చేసుకుంటానని ఆశ పెట్టి ఒక వ్యక్తి ఢిల్లీ తీసుకొచ్చి ఈ గృహంలో ఇరికించాడు.

ఈ విధంగా మోసగించి తీసుకొచ్చిన వ్యక్తికోసం పోలీసులు గాలిస్తున్నారు.

మరో ముగ్గురు అరెస్టయిన వ్యక్తులు వ్యాపారస్తులు. వాళ్లు ఆ ఇంటిలో ఉండగా వచ్చేవారట.

విశాలాంధ్ర

1973 డిసెంబరు 18 మంగళవారం

షేక్ అబ్దుల్లా : కాశ్మీరు

కాశ్మీర్ 'భవితవ్యం'పై కేంద్ర ప్రభుత్వంతో తాను జరుపుతున్న సంభాషణలు ఆశాజనకంగా ఉన్నట్లు, ప్రధాన మంత్రి ఇందిరాగాంధి సమస్యా పరిష్కారంలో చాల ఉత్సుకత చూపుతున్నందుకు షేక్ అబ్దుల్లా మొన్న ఆదివారం నాడు సంతృప్తిని వ్యక్తం చేశారు. షేక్ అబ్దుల్లా విడుదల అనంతరం, ముఖ్యంగా గత కొద్దివారాలుగా ఆయన చేస్తున్న ప్రసంగాలు శ్రద్ధగా గమనిస్తే ఆయన చివరిలో ఆహ్వానించదగిన మార్పు స్పష్టంగా కానవస్తున్నది. లౌకిక వాదులు, ప్రజాస్వామికశక్తులు ఈ నూతన పరిణామానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు

నవంబరు 16 నుండి 18 వరకు హాట్నాలో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యా మహాసభలో షేక్ అబ్దుల్లా కావించిన ప్రసంగం, మత మౌఢ్యాన్ని తీవ్రంగా ఖండించడమేకాక మత ధృక్పథం నుండి సమస్యల పరిష్కార మార్గాలను ప్రతిపాదించే వైఖరిని కూడ నిరసించాడు. జాతి జీవనం నుండి వేరుగా ఉండాలనే ధోరణి, అది ఏ మతస్తులనుండి వ్యక్తమయినా హానికరమైనదేనని స్పష్టీకరించారు. "హిందుస్తాన్ మన మాతృభూమి. మసం వెళ్ళేందుకు మరొక చోటులేదు." అదేవిధంగా ముస్లిం మైనారిటి హక్కులను కత్తిరించే వైఖరిని కూడ విమర్శించాడు. మత మౌఢ్య శక్తులకు అబ్దుల్లా ప్రసంగాలు సహజంగానే కంటగింపుగా ఉంటాయి. ఆ మధ్యన కాశ్మీరులోని ఘటనలు దీనికి నిదర్శనం. కాశ్మీరులో లౌకిక విధానాలకు పచ్చి వ్యతిరేకమయిన జమాతి-ఇ-ఇస్లామీని ఎమర్జెన్సీ కాలమేకాక, గడచిన మార్చిలో స్థానిక స్వపరిపాలనకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పోటీ చేసేందుకు భయపడుతున్న సమయంలో షేక్ అబ్దుల్లా ఆశక్తులను మట్టి కరిపించాడు.

దేశ రాజకీయాలలో హల్లోనగలనని గత ఆగస్టులో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్"కు ఇచ్చిన ఇంటర్వ్యూగాని లేదా ఆ మధ్య భుట్టోకు "అంతర్గత వ్యవహారాలలో" జోక్యం కూడదని, "కాశ్మీరు విషయం" ప్రస్తావన తగదనిచేసిన హెచ్చరిక షేక్ అబ్దుల్లా అలోచనాధోరణిని వ్యక్తం చేస్తున్నాయి. లండన్ టైమ్స్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో "భారత ప్రభుత్వంతో మా తగదా కలయికను గురించికాక, స్వపరిపాలనాధికారం ఎంత అనేదే"నని అన్నారు.

జమ్ము-కాశ్మీరు రాష్ట్రంలో అనేకకారణాలవల్ల ముఖ్యంగా యువకులలో పేరుకుపోయి ఉన్న అసంతృప్తి, దీనికితోడు పాకిస్తాన్ అనుకూలశక్తులు మత దురహంకారశక్తులు, అవలంబిస్తున్న రెచ్చగొట్టే విధానాలవల్ల అప్రమత్తతగాని లేదా పట్టీ పట్టని వైఖరి అనుసరించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయనటంలో సందేహంలేదు. కనుకనే షేక్ అబ్దుల్లా కొన్ని సందర్భాలలో వ్యక్తంచేసే అన్యప్రత లేదా అనుమానాలకు ఆస్కారమిచ్చే అభిప్రాయాలు ఉన్నా కాశ్మీరు ప్రజలు దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలమధ్య భావసైక్యత సాధించటంలో ఉన్న చిక్కులు, సమస్యలు అధిగమించేందుకు షేక్ అబ్దుల్లా చేస్తున్న కృషి మాత్రం శ్లాఘనీయమైనది. రాష్ట్రమంత్రివర్గంలో అబ్దుల్లా చిరకాలసహచరుడు స్నేహితుడు ముఖారక్ షా ప్రవేశేంత్యారలోనే కేంద్రంతో షేక్ అబ్దుల్లా జరిపే సంప్రదింపులు ఈ నూతన మార్పులకు మరింత దోహదం చేయగలవనే అశిద్దాం.

ఇజ్రాయిల్ విదేశాంగ చర్యలను సాగనివ్వరాదు

జెనీవా శాంతి మహాసభ సందర్భంగా ప్రావ్దా పిలుపు

మాస్కో, డిసెంబరు 16

వచ్చేమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్ని పొందించాలని వాంఛిస్తున్న వారందరి కర్తవ్యమల్లా శాంతి ప్రయత్నాలను ఇజ్రాయిల్ విదేశాంగం తలపెట్టడాన్ని నిరోధించడమేనని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా వేడు రాసిందని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

ఇజ్రాయిల్ దురాక్రమణ విధానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఖండించిన పరిస్థితుల లోనూ అంతర్జాతీయ రంగంలో ఇజ్రాయిల్ ఏకాకితనం పెరుగుతున్న తరుణంలోనూ జెనీవా శాంతి మహాసభ జరుగబోతున్నదని ఆ పత్రిక తెలిపింది.

అంతర్జాతీయ వ్యవహారాలపై వ్యాఖ్యా విస్తృత భద్రతా వంపం చేసిన వ్యక్తమైన నిర్ణయం ప్రాతిపదికపై పశ్చిమాసియా సమస్య శాంతియుత పరిష్కారానికి మార్గాన్ని ఏర్పరచిన అనేక అనుకూల అంశాలు ఉన్నాయని ప్రావ్దా పేర్కొన్నది.

అరబ్ ఆక్రమిత భూభాగాలను వదలుకోవడానికి ఇజ్రాయిల్ సిద్ధంగాలేదని, అక్టోబరు యుద్ధానికి పూర్వం కంటే పెంటగన్ సహాయంతో తన ఆయుధ సంపత్తిని పెంపొందించుకోవడమే ప్రధాన సమస్య అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి మోషే డయాన్ చేసిన ప్రకటనలమూడా ఆ పత్రిక వ్యాఖ్యానించింది

సిరియాతో చర్చలకు ఇజ్రాయిల్ విముఖత

యెరూసలెం, డిసెంబరు 18

ఇజ్రాయిల్ దృష్టి ఫైదీలను సంబంధించి సిరియా తన వైఖరిని మార్చుకోనంత వరకు సిరియాతో శాంతి సంబంధాలకు అవకాశం లేదని ఇజ్రాయిల్ప్రధాని శ్రీమతి గోల్డామేర్ సోమవారం తెలిపారు.

సిరియా ఫైదీలపై విచారణ జరుపడం మాత్రమే గాక వారిని విడుదలచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు

యుద్ధంలో గురైన ప్రాంతాలైన గోలన్ గేట్, కొయ్యాలలో నెదుదయం 8 గంటల నుండి 11 గంటలవరకు, సాదర్ లాడ్‌ఖత్రి, రైల్వేబోర్డు ప్రాంతాలలో నేదుదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు కర్ఫ్యూ సడలించబడింది.

గోలాన్ హైట్స్‌లో 2 గంటల కాల్పు పోరాటం

డమాస్కస్, డిసెంబరు 18

గోలాన్ హైట్స్ ఉత్తర రంగంలో నేదు సిరియా, ఇజ్రాయిల్ సైనికుల మధ్య రెండు గంటల కేపు పోరాటం జరిగిందని సిరియా సైనిక ప్రతినిధి తెలిపారు.

పిరంగి దళాలు, టాంకు దళాల పోరాటంలో ఎక్కువగా ఇజ్రాయిల్ వాహనాలు ధ్వంసమైనాయని ఆ ప్రతినిధి తెలిపారు.

"రక్షణ సంస్థల్లో రిటెంచ్‌మెంట్ ఉండదు"

కేంద్ర మంత్రి హామీ

కాన్పూర్, డిసెంబర్ 16

రక్షణ సంస్థల్లో పనిచేసేవారిని రిట్రెంచ్ చేయడం జరగదని ఆ మేరకు కేంద్రం స్పష్టం చేసిందని రక్షణోత్పత్తుల నేటి మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్ ఇక్కడ అన్నారు

విద్యాసంస్థలకు విదేశీసంస్థల నుండి నిధులు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

సహాయానికి సంబంధించి విదేశీ సంస్థలతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోవడానికి విద్యాసంస్థలకు ప్రభుత్వమిచ్చిన సరళీకరణ అన్ని ప్రాంతాలలో పాటింపబడలేదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీనూరుల్ హసన్ తెలిపాడు.

శ్రీ ఎస్. వి. వదానర్ ప్రశ్నలకు జరిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలియచేశారు

దేశంలోకి విదేశీ నిధులు రావటాన్ని కంట్రోలు చేయటానికి సంబంధించినబిల్లును ప్రవేశపెట్టే విషయాన్ని హోం మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని, ఈ బిల్లు ప్రవేశపెట్టినవుడు విద్యాసంస్థలకుసంబంధించిననిబంధనలుకూడా పరిశీలనకు వచ్చేఅవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

రు 10 వేలకు లోపుగా నిధులను యిచ్చే విదేశీసంస్థల ఆనుమతి ప్రస్తుతానికి ప్రభుత్వం పద్దలేదని విద్యాశాఖ డిప్యూటీమంత్రి శ్రీడి. పి యాదవ్ చెప్పారు.

జమ్ము-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీఘర్‌లలో నడిపేవి వరకు విదేశాలనుండి నిధులనుపొందిన విద్యాసంస్థల పేర్లను, నిధులనిచ్చిన దేశాల పేర్లను పత్రకు తెలియజేయగలమని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రికి స్వాగతం

విజయవాడ రైల్వేస్టేషన్‌లో

విజయవాడ, డిసెంబరు 16

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి రాత్రి తిరుపతికి రైలులో వెళుతుండగా విజయవాడస్టేషన్‌లో ఎలుపు పుర ప్రముఖులు కాంగ్రెసువాదులు, జర్నలిస్టులు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు సి హెచ్. బ్రహ్మానందరావు, పి. యల్. నారాయణ, బి. వెంకట్రెడ్డి, డి. బ్రహ్మేశ్వరరావు ప్రభృతులు ముఖ్యమంత్రిని పుష్పమాలాంకృతుణ్ణిచేశారు.

బుధవారం ఉదయం 8 గంటలకు ప్రెస్ క్లబ్ అధ్వర్యాన జరిగే సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

వెల్లూరులో

వెల్లూరు, డిసెంబరు 17

తిరుపతి వెళుతూ ఇక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు రైల్వే స్టేషన్‌లో జిల్లాలోని ఉభయ కాంగ్రెసు గ్రూపులవాడు స్వాగతం చెప్పాడు. కానన పత్నులు శ్రీయుతులు ఆనం వెంకటరెడ్డి, కె. శ్రీహరినాయుడు, చెంచు రామయ్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. కామాక్షయ్య ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు.

జిల్లావరిషత్ అధ్యక్షులు శ్రీ వేనకూరు గోపాకృష్ణారెడ్డికి హృదయమాలలు వేసే అవకాశం కూడా ఇవ్వలేదు. శ్రీ గునుపూరు రామవంద్రారెడ్డి ముఖ్యమంత్రి వున్న కంపార్టుమెంటులోకి ప్రవేశించి వచ్చింది.

వీరట్ పరిస్థితికి విషోన్మాద శక్తుల బాధ్యత

శ్రీ బహుగుణ ప్రకటన

మీరట్, డిసెంబరు 16

మీరట్‌లో పరిస్థితికి మతోన్మాద శక్తులే కారణమని నేడిక్కడ పర్యటించిన ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ వ్యాఖ్యానించారు.

మతోన్మాదశక్తులపై విరుచుకుపడటం మాత్రమే గాక వాటిని నులిమివేయడం జరుగుతుందని ఆయన చెప్పారు

పూర్ణంగా గురైన ప్రాంతాలైన ఢిల్లీ గేట్, కొయ్యాలలో నేడుదయం 8 గంటల నుండి 11 గంటలవరకు, సాదర్ లాడ్‌ఖత్రి, రైల్వేబోర్డు ప్రాంతాలలో నేడుదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు కర్ఫ్యూ సడలించబడింది.

కేరళ విద్యార్థి, యువజన మహాసభలు ముగింపు

కన్నూరు, డిసెంబరు 8

ఇక్కడి 3 రోజులు రోజులుగా జరుగుతున్న కేరళ విద్యార్థి, యువజన మహాసభలు నేటితో ముగిశాయి.

జైళ్ళలోఉన్న నక్సలైటులందరినీ విడుదల చేయాలని మహాసభ ముగింపు సందర్భంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర రవాణామంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ నేటి సమావేశంలో ప్రసంగించారు.

జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి పోరాటం

నెల్లూరుజిల్లా యువజన మహాసభలో సుధాకర్‌రెడ్డి పిలుపు

నెల్లూరు, డిసెంబరు 17

జాతీయ ప్రజాతంత్ర విప్లవ పరిపూర్తికి యువతరం ఏమైక్యంగా ముందుకు పాగాలని అఖిలభారత యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎన్. సుధాకరరెడ్డి విజ్ఞప్తిచేశారు

నెల్లూరుజిల్లా 4 వ యువజనసహాసభలో మిన్న ఇక్కడ ఆయన ప్రసంగించారు

మహాసభ అధ్యక్ష వర్గానికి శ్రీయుతులు కె. వి. రమణయ్య కె బుజ్జిరెడ్డి, గూడూరు కృష్ణయ్య ఎన్నికయ్యారు. సారధ్య సంఘానికి శ్రీయుతులు కె. చంద్రమోహన్, వి. ముక్కంటి, వి. వెంకటయ్య, జె. ఎ. అమరనాథ్ ఎన్నికయ్యారు. శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి వతాకావిష్కరణ చేస్తూ యువజన పతాకం సమరశీల చరిత్ర వివరించాడు.

మహాసభలో జిల్లా నలు మూలల నుండి వచ్చిన 200 మంది యువకులు పాల్గొన్నారు. సభా ప్రాంగణ మంతా యువజన పతాకాలతో అందంగా అలంకరించారు. ప్రవేశ ద్వారానికి "దక్కా మాకొండయ్య గేట్" అని పేరు పెట్టారు.

ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, ప్రదేశ్ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు మహాసభ జయప్రదం కావాలని తమ సందేశా లందించారు

యువతరం కర్తవ్యం

సుధాకరరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలాఅన్నారు:"ప్రస్తుత వ్యవస్థలో యువతరం పనించాల్సిన కీలక బాధ్యతలున్నాయి. మత తత్వనినాదాలతోఅభివృద్ధినిరోధకులు మనల్ని వెనకదోవలు పట్టించజూస్తున్నారు వానాటికి నిరుద్యోగం పెరుగుతూంది. దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి. వ్యైపేట రంగాన్ని క్రమంగా రద్దుచేయాలి.

సోవియట్ సాయాన్నిమాత్ర మనదేశ బూర్జువావర్గం దుర్వినియోగం చేయ గలదు. ఎందుకంటె వాళ్ళను అదుపులో పెట్టే స్థితిలో కాంగ్రెసులేదు. అందువల్ల గుర్తుపెట్టుకోదగినది, పెట్టుబడిదారులూ వ్యతిరేకంగా యువతరం పోరాటం ఉధృతం కావలసిన అవసరం నేడు ఇంకా పెరిగింది.

అంతకుముందు తక్కా మాకొండయ్య మృతికి మహాసభ సంతాపం ప్రకటించింది. పాబ్లో నెరూదా, సజ్జాద్ జహీర్, మాతెం పాటి బాలభాస్కరరావు, బూరా సీతా రామయ్యలకు తోహార్లర్పించింది.

జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. చంద్రమోహనరెడ్డి గత మహాసభ నుండి కార్యకలాపాలను సమీక్షించారు.

నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గాన్ని మహాసభ ఏక గ్రీవంగా ఎన్నుకుంది

అధ్యక్షులు బుజ్జిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. వి. రమణయ్య, గూడూరు కృష్ణయ్య, కార్యదర్శి వి. వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా ఎస్. మస్తాన్ (కావలి) ఎం. పార్థసారధి (నూళ్ళూరుపేట) కార్యవర్గసభ్యులుగా మాజీ కార్యదర్శి శ్రీ కె. చంద్రమోహన్‌తో పాటు 9 మంది ఎన్నికయ్యారు.

కొచ్చిన్‌లో జరిగే అఖిలభారత యువజన మహాసభ ముందుగా 2000 సభ్యత్వం చేర్పించడానికి కార్యవర్గం నిర్ణయించింది.

కేరళ విద్యార్థి, యువజన మహాసభలు ముగింపు

కన్నూరు, డిసెంబరు 8

ఇక్కడి 3 రోజులు రోజులుగా జరుగుతున్న కేరళ విద్యార్థి, యువజన మహాసభలు నేటితో ముగిశాయి.

జైళ్ళలోఉన్న నక్సలైటులందరినీ విడుదల చేయాలని మహాసభ ముగింపు సందర్భంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర రవాణామంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ నేటి సమావేశంలో ప్రసంగించారు.

పార్లమెంటులో రాష్ట్రవిభజనకు బిల్లు ప్రవేశ పెటాలట

విశాఖపట్నం, డిసెంబర్ 16

పార్లమెంటు ఉభయతత్ర పత్రకం బిల్లును ఆమోదించకుండా, రాష్ట్ర విభజనకు బిల్లును ప్రతిపాదించాలని నేను ఇక్కడ జరిగిన విశాఖజిల్లా జై ఆంధ్ర సదస్సు కోరింది

తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాధం కలిసిపుండటానికి ఇష్టపడలేని ఆంధ్ర, తెలంగాణా ప్రజలను కలిసి వుంచ దానికి చేసే ప్రయత్నం 'నూడు కాళ్ళ పసుగు' లాంటిదే అని ఎంగ్ విమర్శించాడు

విభజనకు తోడ్పాటునిచ్చే అన్ని వర్గాలు ఒకే వేదికమీదకు కలిసిరావాలని తీర్మానంలో విజ్ఞప్తి చేశారు

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు సదస్సుకు అధ్యక్షత వహించారు

తెలంగాణా ప్రజా సమితి నాయకులు శ్రీ వి సత్యనారాయణరెడ్డి సభస్సులో పాల్గొన్నారు.

మంత్రులు జిల్లాలో ప్యుదన జరిపే టప్పు డు ప్రదర్శనలను విరక్తిహించాలని సదస్సు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సదస్సు అనంతరం బహిరంగ సభ జరిగింది.

రాష్ట్ర గవర్నర్‌కు కంటి ఆపరేషన్

హైదరాబాద్, డిసెంబరు 16

నేడిక్కడ సరోజినీదేవి ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ కందూభాయ్ దేశాయ్‌కు ఆస్పత్రి సూపరింటెండెంటు డా. పి శివారెడ్డి కంటి ఆపరేషన్ చేశాడు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆరోగ్య మంత్రి శ్రీ కె రాజమల్లు, విద్యుత్ మంత్రి శ్రీ జి. రాజారామ్ ఆస్పత్రికివచ్చి ఆయనను పరామర్శించారు.

ఎన్నికల పొత్తుకు స్వతంత్రపార్టీ యత్నాలు

ఒంగోలు, డిసెంబరు 16

ఉత్తర ప్రదేశ్ శాసనసభ ఎన్నికల దుష్పచ్రారానికి వ్యతిరేకంగా ఏర్పడిన ఫ్రంట్‌లో కాంగ్రెస్(ఆర్), కాంగ్రెసేతర, కమ్యూనిస్టేతర పార్టీలు ఏదోఒక రకమైన ఒప్పందానికి రావాలని స్వతంత్రపార్టీ చైర్మన్ శ్రీ పీలు మోదీ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

అల్లాంటి ఒప్పందంలోనికి కొన్ని ఎతి పక్ష పార్టీలతో స్వతంత్రపార్టీ చర్చలు జరుపుతున్నదని అయన తెలిపాడు.

వసంతకుమారి గాత్ర కచేరి

విజయవాడ, డిసెంబరు 16

పద్మవిభూషణ శ్రీమతి ఎం ఎల్. వసంతకుమారి గాత్ర కచేరి నేటి రాత్రి శ్రీ కనకదుర్గ కళాసమితి ఆధ్వర్యాన జరిగింది

శ్రీమతి వసంతకుమారి ప్రత్యేకత మాధుర్యంతోపాటు అలోకేశ పాకటం, రోడి వర్ణం, దిల్లీలో కీర్తన తర్వాత హాయిగా ఆలాపిస్తూ భక్తి కల్యాణి పాడారు

సామిత రాగంలో (మోక్షము కలదో) ఎంత మధురంగా పాడినప్పటికీ, ఆలాపన స్వరం బాగున్నప్పటికీ, త్యరిత గతిని పాడిసందున సాహిత్యపరంగాఏదోలోపంగానే ఉన్నది.

గోల్డామేర్‌తో కిసింగర్ భేటీ

ఔదుపలెం, డిసెంబర్ 17

ఇజ్రాయిల్ ప్రధాని గోల్డామేర్‌తో విన్న 3 గంటలపాటు జరిపిన చర్చలు "చాలా బాగున్నాయి"నిఅమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ అన్నాడు

అంతకుమించి ఆయన ఏమీ చెప్పలేదు. ముందుగా వారిద్దరే చర్చించారు. తర్వాత రక్షణ మంత్రి డయన్ ఉపప్రధాని అలాన్, విదేశాంగ మంత్రి ఎబన్‌తో కలసి సంప్రదించారు.

సోవియట్‌లో జీవన ప్రమాణాలుమరింత పెంపు

'73 ఆర్థిక విజయాలపై బ్రెజ్నెవ్ సమీక్ష

మాస్కో, డిసెంబర్ 17

దేశంలో సమిష్టి వంపద ఎక్కువయ్యే కొద్దీ జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ కేంద్రకమిటీ ప్లీనంలో చెప్పారు.

ఆర్థిక వ్యవస్థపై సంవత్సరాంతంలో ఇచ్చే ప్రధాన సమీక్షలో ఆయన అనేక అంశాలను సమగ్రంగా పరిశీలించాడు. ఈ ప్రసంగం పూర్తిపాఠాన్ని "ప్రావ్దా" దిన్న ప్రచురించింది.

ఆర్థిక వ్యవస్థలో వ్యక్తిగత బాధ్యతకు మరింత అవకాశం ఇవ్వాలని బ్రెజ్నెవ్ చెప్పారు. పంకుచిత భావనలుండే అధికార్లు, పట్టుదలలేని ఆర్థిక నిర్వాహకులను బ్రెజ్నెవ్ విమర్శించారు

"క్రమ ఒక్కంచె తమ సంక్షేమానికి మూలం" అని ప్రజలంతా గుర్తించాలన్నారు

ఈ ఏడాది సోవియట్ ప్రజలు ఆర్థిక సాంకేతిక రంగంలో అంచనాలు మించి సాధించిన అపూర్వ విజయాలవట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

"క్రమలో బాధ్యత, వ్యవస్థాత్మకత, నూతనత్వానికి అన్వేషణ" సాగించే విధంగా ప్రజలను మరింతగా కార్యోన్ముఖులు అను చేయడానికి ప్రవార సాధనాలు, రచయితలు, కళాకారులు ముందుకు రావాలన్నారు.

మా స్కో లో కామరుజ్జమాన్

మాస్కో, డిసెంబరు 17

బంగ్లాదేశ్ విదేశ వాణిజ్యమంత్రి అహ్మద్ కామరుజ్జమాన్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం మిన్న ఇక్కడికి వచ్చింది.

కాల్పుల విరమణ రేఖ వద్ద ఘర్షణ

నలుగురు ఇజ్రాయిల్ సైనికులకు గాయాలు

టెల్‌అవీవ్, డిసెంబరు 16

ఈజిప్టు, సిరియా కాల్పుల విరమణ రేఖలవద్దనేడు జరిగిన ఘర్షణలలో నలుగురు ఇజ్రాయిల్ సైనికులు గాయపడినట్లు ఇజ్రాయిల్ సైనిక ప్రకటనద్వారా తెలియవచ్చింది.

సైనికులకు సుమారు 18 కిలో మీటర్ల దూరంలో వున్న సైన్యా వద్ద 40 నిమిషాల సేపు జరిగిన ఘర్షణలో ముగ్గురు ఇజ్రాయిల్ సైనికులు గాయపడినట్లు ఆ ప్రకటన తెలిపింది

నేడు పగటి పూట సిరియా రంగంలో గోలన్ హైట్స్‌కు చెందిన లీట్‌ఖాన్ ప్రాంతానికి సమీపంలో తమ స్థావరాలపై సిరియా సైనికులు పిరంగి కాల్పులు జరిపినట్లు ఇజ్రాయిల్ ఆరోపించింది

సూయజ్ రంగంలో, ఇస్మాయిలియాకు దక్షిణంగా, చిన్న తరహా ఆయుధాలతో జరిపిన కాల్పులలో ఒక ఇజ్రాయిల్ సైనికుడు గాయపడినట్లు ఆ సమాచారంలో తెలియచేయ బడింది.

ఫ్రాన్స్‌లో ఒకే వ్యక్తికి రెండు పార్లుగుండెమార్పిడి

పారిస్, డిసెంబరు 16

ఒక హృద్రోగికి ఫ్రెంచి సైద్ధాంతికుడం అతడి గుండె తొలగించి, దాని స్థానంలో మరొక కొత్త గుండెను అమర్చింది. అయితే ఆ గుండె కూడా పరిగా పనిచేయనందున, 48 గంటల తరువాత మరొక గుండెను అమర్చినట్లు యిక్కడి సైద్ధాంతిక వర్గాలవారు తెలియజేశారు

30 సంవత్సరాల వయస్సు కలిగిన ఆరోగి ఏటీ-సాల్‌పీట్రియర్ ఆసుపత్రిలో సంతృప్తికరంగా వున్నట్లు వారు విన్న తెలియజేశారు. డాక్టర్ క్రిస్టియన్ కాబ్రోల్ యీ గుండె మార్పిడి ఆపరేషన్లు చేశాడు. అయితే ఆ ఆపరేషన్లపై వ్యాఖ్యానించడానికి ఆయన విరాకరించారు. మొదటిగుండె మార్పిడి మంగళవారం, రెండవసారి గుండె మార్పిడి గురువారంనాడు జరిగాయి.

మొహా ఎన్నికల్లో ప్రశాంతంగా పోలింగ్

ఇండోర్, డిసెంబరు 16

మొహా శాసనసభ ఉపఎన్నికలు నేడు ప్రశాంతంగా జరిగాయి.

ఓటర్లు8నుండి80 శాతంవరకు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎట్టణ ప్రాంతాలకన్న గ్రామీణప్రాంతాల్లోఎక్కువఓట్లుపోలైనాయి.

ఈ నియోజకవర్గంలో ఆదుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ముజిబుర్‌రహ్మాన్ కొడుకుపై పొరపాటున పోలీసు కాల్పులు

ఢాకా, డిసెంబర్ 16

బంగ్లాదేశ్ ప్రధానిషేక్ ముజిబుర్‌రహ్మాన్ పెద్ద కుమారుడు షేక్ కమాల్ నేడు తుపాకి కాల్పులకు గురయ్యాడు.

నగరంలో స్వాతంత్ర్య దినోత్సవ ఆలంకరణలను చూడటానికై ఆయన ఒక జీపులో వెళుతుండగా నగర మధ్యభాగంలోవున్న బంగ్లాదేశ్ ధ్యాంకుముందు ఈ పొరపాటు జరిగింది

వెంటనే ఆయన్ను ఢాకా మెడికల్ కాలేజీ హాస్పటల్లో చేర్పించగా, ఆపరేషన్ చేశారు.

కమాల్ వయస్సు 22 సంవత్సరాలు. ప్రాణాపాయం ఏమీలేదని హాస్పటల్ అధికారులు తెలిపారు.

ఈ విషయమై బంగ్లాదేశ్ హోంమంత్రి అబ్దుల్‌మాలిక్ ఉకిలీనుపిలిపించగా పోలీసులు తమను గుర్తించక పొరపాటున కాల్పులు చేసినట్లు ఆయన తెలిపాడు.

అనుమానించతగిన వ్యక్తిగా భావించి గస్తీ తిరుగుతున్న పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తుంది.

ప్రధాని ముజిబుర్‌రహ్మాన్ హాస్పటల్‌కు వెళ్ళి పరామర్శించి చూచారు

నగరంలోను, నగర శివార్లలోను ఈ పొరపాటు జరిగిన వెంటనే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యార్థి నాయకుడు షేక్ కమాల్ ప్రాతఃత్కాల సమరయోధుడు.

సోవియట్ సాంస్కృతిక కేంద్రంపై బాంబు దాడి

ఢాకా, డిసెంబరు 16

సోవియట్ సాంస్కృతిక కేంద్రంపైనా ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్యాలయంపైనా నేడు పెట్రోలు బాంబులుదాడి జరిగింది.

ఈ ప్రాంతంలోనే ముజిబుర్‌రహ్మాన్ విగ్రహాన్ని కూడా కాల్పులు జరిగాయి

అయితే సోవియట్ సాంస్కృతిక కేంద్రానికి ఎట్టాంటి నష్టం జరగలేదు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్యాలయ ద్వారం పాక్షికంగా ధ్వంసమయ్యాయి.

అగ్నిమాపకదళం రాకముందె వంట మంటలను ఆర్పివేశారు.

"రష్యమంత్రికి లోకోరన్నింగ్ సిబ్బందిఅసోసియేషన్ అల్టిమేటం

48 గంటలలోగా సమస్యల పరిష్కారానికై

కొచ్చిన్, డిసెంబరు 16

10 గంటల డ్యూటీతో సహా అపరిష్కృతంగా వున్న ఆరు డిమాండ్లను 48 గంటలలోపుగా పరిష్కరించకపోయినట్లైతే 76 వేల మంది లోకోరన్నింగ్ సిబ్బంది, తూర్పు, ఉత్తర రైల్వేలలో కార్యక్రమాలు చేస్తున్న సమ్మెలో తేరుతారని అఖిల భారత లోకో రన్నింగ్ సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యం. రత్నసభాపతి నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఈ విషయంలో కేంద్ర రైల్వే మంత్రికి అల్టిమేటం వంపించామని ఆయన చెప్పారు.

ఆగస్టు 18 వ తేదీ ఒప్పందంలోని అంశాలన్నింటినీ రైల్వేమంత్రి ఉల్లంఘిస్తూ వాస్తవిమెంటులో తప్పుదు ప్రకటనలుచేస్తూ దేశాన్ని తప్పుదోవన పట్టిస్తున్నారని ఆయన చెప్పారు.

రవాణా స్తంభన

న్యూఢిల్లీ, నవంబరు 18

ఉత్తర రైల్వేలో లోకో సిబ్బంది అక్ర మ్మిక సమ్మె కారణంగా నేడు రెండవరోజున రైళ్ళ రాకపోకలు పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. గత రాత్రి నుంచి గూడ్సు బండ్లరాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఢిల్లీ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ బండ్లతోసహా అనేకరైళ్ళు నిలిచిపోయాయి. అనేక రైళ్ళు ఢిల్లీ స్టేషన్‌మంచి 5 గంటలు ఆలస్యంగా బయలుదేరాయని రైల్వే అధికారి ఒకరు తెలిపాడు

ఢిల్లీ స్టేషన్‌లో లోకోరన్నింగ్ సిబ్బంది ఎవరూ పనులకు హాజరు కాలేదు

రైల్వే అధికార్ల ప్రకటన

